# అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం 17న

సోమాజిగూడ, న్యూస్‌టుడే: అక్కినేని జీవితం యువతకు స్ఫూర్తి కావాలనే లక్ష్యంతో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో 'అక్కినేని అంతర్జాతీయ పురస్కారాలు' ఇస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ తెలిపారు. పలు రంగాల్లో సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరిస్తున్నట్లు శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో వివరించారు. పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 17న కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్‌ఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సత్కారాలకు తొమ్మిది మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. డా. కె.ఐ. వరప్రసాద్ (శాస్త్ర సాంకేతిక రంగం), జస్టిస్ ఎస్. పర్వతరావు (చట్టం, న్యాయం), ఐఏఎస్ అధికారి పి. సంపత్ కుమార్ (పౌరసేవలు), ఎం. ఎస్. రాజు (విద్యా రంగం), దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు (సినిమా), డా. వంశీ రామరాజు (సామాజిక సేవ), గుమ్మడి గోపాలకృష్ణ (రంగస్థలం), డా. గోపీచంద్ మన్నం (వైద్య రంగం), జ్యోతి సురేఖ వెన్నం (యువత - క్రీడా రంగం)లను ఎంపికచేసినట్లు పేర్కొన్నారు. అలాగే 'అక్కినేని వ్యక్తిత్వం, జీవితం యువతరానికి ఒక స్ఫూర్తి సంతకం కావాలి' అనే అంశంపై స్వాతి వారపత్రిక సౌజన్యంతో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు రూ. లక్ష బహుమతి ప్రధానం చేస్తామన్నారు. సమావేశంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రవి కొండబోలు, కార్యదర్శి శారద ఆకునూరి, బోర్డ ఆఫ్ డైరెక్టర్ మురళి వెన్నం, చలపతిరావు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న తోటకూర ప్రసాద్, తదితరులు